01ATP16F_01ATP16F.qxd 16-05-2024 PM 10:57 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 17 మే 2024 పేజీలు : 04

# ఉరవకొండ కోర్టుకు తాడిపత్రి ఎన్నికల ఘర్షణ కేసులో నిందితులు..!

- ఈనెల 30వ తేదీ వరకు 91 మందికి రిమాండ్ విధించిన న్యాయమూర్తి - ప్రత్యేక భద్రత నడుమ రాత్రి ఉరవకొండ నుండి కడప సెంట్రల్ జైలుకు తరలింపు - నిందితుల కోర్టు హాజరుపెట్టడం దృష్ట్య ఉరవకొండలో పోలీసుల ఆంక్షలు - కోర్టు సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలవద్ద జనాన్ని చెదరగొట్టిన పోలీసులు
- ట్రాఫిక్ ఆంక్షలు, బైపాస్ నుండి కోర్టు వరకు సాయుధ బలగాల ప్రత్యేక భద్రత




ఉరవకొండ కోర్టులో హాజరుపర్చడానికి నిందితులను తీసుకొచ్చిన దృశ్యం, కోర్టువద్ద పోలీసుల భద్రత దృశ్యం



ప్రధాన రోడ్డులో పోలీసుల భద్రత

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం 14న తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య జరిగిన ఘర్షణలో అదుపు చేయడానికి వెళ్లిన పోలీసులపై ఇరువర్గాలు దాడిచేసి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి, సీఐ మురళీకృష్ణపై దాడిచేసి గాయపర్చిన కేసులో నిందితులుగా ఉన్న ఇరు పార్టీలకు చెందిన 91 మంది నిందితులను పోలీసులు అరెస్టుచేసి గురువారం ఉరవకొండ మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. దీంతో విచారించిన న్యాయమూర్తి దుర్గాకళ్యాణి వారికి ఈనెల 30వ తేదీ వరకు 14 రోజుల డిమాండ్ ఆదేశాలు జారీ చేయడంతో రాత్రి వారిని పోలీసులు కట్టుదిట్టమైన సాయుధ పోలీసుల భద్రత నడుమ కడప సెంట్రల్ జైలుకు తరలించారు. వివరాల్లోకి వెళితే...

14న జరిగిన ఘర్షణను నిలువరించడానికి వెళ్లి వారి చేతిలో గాయపడిన తాడిపత్రి అర్బన్ సీఐ మురళీకృష్ణ పిర్యాదు మేరకు తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, టీడీపీ నాయకుడు సూర్యమునిలతోపాటు మరో 95 మందిపై హత్యాయత్నం, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం, ప్రభుత్వ అధికారుల విధులకు అడ్డుపడటంపై ఐపీసీ 147, 148, 188, 332, 353, 307, రెడ్‌విత్ 149 సెక్షన్లు, 3,4 పీడీపీపీఏ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తాడిపత్రి పోలీసుల ద్వారా తెలిసింది. కేసులో నిందితులుగా ఉన్న వారిలో 91 మందిని అరెస్టుచేసి ఉరవకొండ కోర్టుకు హాజరుపర్చగా అందులో టీడీపీకు చెందిన 54 మంది, వైఎస్సార్‌సీపీకు చెందిన 37 మంది ఉన్నారు. నిందితులను ఉదయం జిల్లా కేంద్రం నుండి ఉరవకొండకు తీసుకువస్తున్న నేపథ్యంలో గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ యుపీఎస్, రూరల్ సీఐలు సురేష్‌బాబు, ప్రవీణ్‌కుమార్, గుంతకల్లు సర్కిల్‌లోని సీఐలు, ఎస్ఐలు ఇతర సిబ్బందితో పట్టణంలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను మళ్లించి కోర్టు ఆవరణంలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాలవద్ద జనం ఎవరూ లేకుండా చెదరగొట్టారు. స్థానిక అనంతపురం-బళ్లారి బైపాస్ నుండి కోర్టు వరకు అడుగడుగున ఆంక్షలు విధిస్తూ బందోబస్తును ఏర్పాటు చేయడంలో ఉరవకొండలో ఏం జరిగిందో అర్థంకాక సామాన్య ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మధ్యాన్నం నిందితులను మూడు బస్సులు, ఐచర్ వాహనంలో కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉరవకొండ పోలీస్ స్టేషన్ ఆపై కోర్టుకు తరలించారు. కోర్టు ఆవరణంలోని సామాన్య ప్రజలను, మీడియాను కూడా అనుమతించకుండా పోలీసులు ఆంక్షలు పెట్టారు. కోర్టులో విచారణ అనంతరం మేజిస్ట్రేట్ రాత్రి 7.30 గంటల సమయంలో రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో వారిని కడప సెంట్రల్ జైలుకు దాదాపు 100 మంది పోలీసుల భద్రత నడుమ తరలించారు. కాగా ఉదయం నుంచి గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు కోర్టు వద్దే ఉండి పరిస్థితిని సమీక్షించారు.



ప్రభుత్వ కార్యాలయాలవద్ద జనాన్ని చెదరగొడుతున్న పోలీసులు




ప్రత్యేక వాహనాల్లో గట్టి భద్రత నడుమ నిందితులను కోర్టుకు తీసుకొస్తున్న దృశ్యాలు

# కేంద్ర ఎన్నికల సంఘం కఠినచర్యలు

- అనంతపురం ఎస్పీ అమిత్ బర్దర్ సస్పెన్షన్
- తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, సీఐ మురళీకృష్ణల సస్పెన్షన్




ఇటీవల జరిగిన అల్లర్లలో అల్లరిమూకల దాడికి వెనక్కు తగ్గుతున్న పోలీసు బలగాలు, శాంతి భద్రతలను పరిరక్షించలేదనే కారణంతో సస్పెన్షన్‌కు గురైన ఎస్పీ అమిత్ బర్దర్



మొన్నటి అల్లర్లలో పోగైన అల్లరిమూకలు

**తాడిపత్రి, మే 16, ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, తాడిపత్రి డీఎస్పీ గంగయ్య, సీఐ మురళీకృష్ణలను సస్పెన్షన్ చేస్తూ గురువారం జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల అనంతరం తాడిపత్రిలో చోటు చేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమయ్యారనే కారణంగా వీరి ముగ్గురిని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. తాడిపత్రిలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలను సీరియస్‌గా పరిగణించిన ఈసీ శాఖాపరమైన విచారణ చేపట్టాలని కూడా ఆదేశించింది. పోలీసు అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతోనే ఈ దాడులు శృతి మించాయని ఈసీ సీఎస్, డీజీపీలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక దర్యాప్తు బృందంతో తాడిపత్రిలో జరిగిన అల్లర్లపై పూర్తిస్థాయిలో విచారించి విచారణ నివేదికను సమర్పించవలసిందిగా సీఎస్, డీజీపీలను ఈసీ ఆదేశించింది. ఎన్నికల ఫలితాల ప్రకటనానంతరం ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావులేకుండా 25 సీఏపీఎఫ్ కంపెనీల కేంద్రబలగాలను ఏపీకి పంపాలని కేంద్ర హోమ్ శాఖను ఈసీ కోరినట్లు సమాచారం.



పోలీసుల లాఠీఛార్జికి బలవుతున్న సామాన్యులు



పోలీసుల చేతిలో హూనమైన ఎమ్మెల్యే ఇంటిలోని వ్యక్తుల శరీరాలు

# స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత

## - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**హిందూపురం టౌన్, మే 16 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎంలను ఆయా స్ట్రాంగ్ రూములకు చేర్చి మూడంచెల భద్రతను పటిష్టం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. గురువారం మధ్యాహ్నం హిందూపురం పట్టణ సమీపంలో బిట్ కళాశాల స్ట్రాంగ్ రూ ముల వద్ద ప్రస్తుత పరిస్థితులను, భద్రత చర్యలను విధులు నిర్వర్తిస్తున్న వారి పనితీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం కౌంటింగ్‌ల ప్రక్రియను రెండు కేంద్రాల్లో చేపట్టినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల్లో ఈవిఎంలను వుంచి మూడంచెల భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు, రెండో అంచెలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు, మూడో అంచెలో స్థానిక పోలీసులు 24 గంటల పాటు రక్షణగా వుండేలా ఏర్పాటు చేశారు. వీరితో పాటు కంట్రోల్ యూనిట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు సిసి కెమె రాలు అమర్చారు. భద్రత వ్యవస్థ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను ఏర్పా టు చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో డిఎస్‌పి స్థాయి అధికారులు ఇతర పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో 24 గంటలు విధులు ఆ కౌంటిం గ్ సెంటర్లలో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అనంతరం స్ట్రాంగ్ రూ ములను పరిశీలించిన తరువాత సంబంధిత ఆర్ఒలకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలు నిబంధనలను ఎవరు కూడా అతిక్రమించరాదని కౌంటింగ్ సెంటర్ల ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో వుందని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా కౌం టింగ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న వారు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా వుండాలని, పోలీసుశాఖ నేతృత్వంలో గట్టి బందోబ స్తు చేపట్టాలని, చిన్నపాటి అవాంఛనీయ సంఘట నకు కూడా తావి వ్వరాదన్నారు.

జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ నిర్వ హిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూముల తనిఖీలో భాగంగా ఈవిఎం గదులను పరిశీలించి సంబం ధిత అధికారులకు సిసి కెమెరాల పనితీరు, పోలీసు పహారా నిరంతరం విద్యుత్ సరఫరా ప్రత్నామ్యాయ ఏర్పాట్లు, తదితర అం శాలపై పలు సూచ నలు, ఆదేశాలు చేశారు.

అలాగే కమాండ్ కంట్రోల్ రూ మ్‌ను పరిశీ లించిన తరువాత విజిటర్స్ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్య క్రమంలో హిందూపురం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్ట ర్ అభిషేక్‌కుమార్, పెనుగొండ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అపూ ర్వభ రత్, పుట్టపర్తి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖ, ధర్మవరం రిట ర్నింగ్ అధికారి వెంకటశివారెడ్డి, మడకశిర రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్, హిం దూపురం డిఎస్‌పి కంజక్షన్, సిఐ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ అరుణ్‌బాబు

# స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత

- అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 16 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల దృష్ట్యా జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను రోజువారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జెఎన్‌టియులో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలు అత్యంత పకడ్బందీగా వుండాలన్నారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా వుంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. భద్రతా చర్యల్లో ఎలాంటి అలసత్వం వుండరాదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి, తహాశీల్దార్లు, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



← స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



స్ట్రాంగ్ రూము వద్ద భద్రత వున్న దృశ్యం →

# నియోజకవర్గ ఓటింగ్‌లో పుట్టపర్తి ఓటర్లే అధికం

**పుట్టపర్తి రూరల్ మే 16 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా పుట్టపర్తి నియెజకవర్గంలోని ఆరు మండలల్లో 2,11,062 ఓటర్లు ఉండగా వారిలో నియోజకవర్గ వ్యాప్తంగా 1,82,093 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని మండలాల వారిగా స్త్రీ,పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. వాటిలో పుట్టపర్తి మండల వ్యాప్తంగా 11,242 మంది పురుషులు ఉండగా వారిలో 10190మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు., 11,318 మంది స్త్రీ ఓటర్లు ఉండగా వారిలో 10178 మంది ఓటు హక్కును వినిమో గింకుకోగా మొత్తం 20368 ఓట్లు పోలయ్యి,90.28%గా నమోదయింది. కొత్తచెరువు మండల వ్యాప్తంగా 16254 మంది పురుషులు ఉండగా వారిలో 14147 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.16769 మంది స్త్రీలు ఉండగా వారిలో 14371 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం 28519 ఓట్లు పోలయ్యి,86.36%గా నమోదయింది.బుక్కపట్నం మండల వ్యాప్తంగా 16147 మంది పురుష ఓటర్లు ఉండగా వారిలో 14150 మంది ఓటు హక్కును వినిమోగించుకున్నారు.16439 మంది స్త్రీ ఓటర్లు ఉండగా 14091 మంది ఓటు వేయగా మొత్తం 28241ఓట్లు పోలయ్యి 86.67 %గా నమోదయిందింది.నల్లమాడ మండల వ్యాప్తంగా 16687 మంది పురుష ఓటర్లు ఉండగా వారిలో 14878 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. 16894 మంది స్త్రీ ఓటర్లు ఉండగా 14421 మంది ఓటు వేయగా మొత్తం 29300 ఓట్లు పోలయ్యి ,87.25%గా నమోదయింది. అమడగూరు మండల వ్యాప్తంగా 11353 మంది పురుష ఓటర్లు ఉండగా వారిలో 10198 మంది తమ ఓటును వేశారు.11733 మంది స్త్రీ ఓటర్లు ఉండగా వారిలో 10340 మంది ఓటు హక్కును వినియోగించుకొగా మొత్తం 20539 ఓట్లు పోలయ్యి,88.96%గా నమోదయింది.ఓడిసి మండల వ్యాప్తంగా 19311 మంది పురుష ఓటర్లు ఉండగా వారిలో 16895 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.19843 మంది స్త్రీ ఓటర్లు ఉండగా వారిలో 16891 మంది ఓటు వేయగా మొత్తం 33786 మంది తమ ఓట్లు పోలయ్యి,86.29 % గా నమోదయింది.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 13170మంది పురుష ఓటర్లు ఉండగా వారిలో 10504మంది తమ ఓటు హక్కును వినియోగింకున్నారు.అలాగే 13860 మంది స్త్రీలు ఉండగా వారిలో 10834 మంది ఓటు వేయగా మొత్తం 21340 ఓట్లు పోలయ్యి,78.84%గా నమోదయింది.ఈ ఎన్నికలలో పుట్టపర్తి నియోజక వర్గ వ్యాప్తంగా 90962మంది పురుషులు,91126 మంది స్త్రీలు,ఇతరులు 5 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీంతో పుట్టపర్తి నియోజకవర్గం పొలింగ్ శాతం 86.27%గా నమోదయ్యింది.

02ATP27_02ATP27.qxd 16-05-2024 PM 10:37 Page 1



## విద్యాశాఖ అధికారులు ఉన్నట్టా లేనట్టా... సీపీఎం

**రాయదుర్గం, మే 16 ప్రభాతవార్త:**

పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ముఖ్యంగా సెయింట్‌థామస్, ఏవిఆర్, పివిఆర్, భావన, ఇన్ఫాంట్ జీసస్, స్టోన్ వ్యాలీ, నారాయణ తదితర పాఠశాలలు యదేచ్ఛగా విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ఎన్నికల ప్రచారాన్ని తలపించేలా తమ పాఠశాలల సిబ్బందితో ముందస్తు అడ్మిషన్లపై పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేస్తుంటే మండల విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నట్లు అని, అసలు మండలంలో విద్యాశాఖ అధికారులు ఉన్నారా లేరా అని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బి. మల్లికార్జున గురువారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. యదేచ్ఛగా ఈ పాఠశాలలు ముందస్తు అడ్మిసన్లపై విస్తృతంగా ప్రచారం చేస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం ఎందుకని ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోలేకపోతున్నారో సమాధానం చెప్పాలని సీపీఎం పార్టీ తరుపున ఆయన డిమాండ్‌చేశారు. ఇదే ముందస్తుఅడ్మిషన్లపై ఈ పాఠశాలలు చేస్తున్న ప్రచారం పట్ల విద్యాశాఖ అధికారులకు విద్యార్థి సంఘాలు అనేక మార్లు ఫిర్యాదు చేసినా ఎందుకని ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోలేకపోయారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ముందస్తు అడిష్మన్లపై ప్రచారం చేసుకోవడానికి ఇంకా గడువు ఉన్నప్పటికి, దాన్ని బేకాతరు చేస్తూ ముందస్తుగానే ఈ ప్రైవేట్ పాఠశాలలు ఈ రకంగా విద్యా హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుకొని లాభార్జనలు పొందేందుకు విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, నిజంగా ఈ మండలంలో విద్యాశాక అధికారులు ఉండి ఉంటే పట్టణంతో పాటు గ్రామాలలో విస్తృతంగా ముందస్తు అడ్మిషన్లపై ప్రచారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాహక్కు చట్టం ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## అవమానం చేశారని ఆత్మహత్య

**బ్రహ్మసముద్రం మే 16 ప్రభాతవార్త,**



వన్నూరుస్వామి మృతదేహం

మండంలోని ఎరడికెరకు చెందిన వన్నూరు స్వామి (40) బుధవారం రాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని అత్మహత్య చేసుకొన్నాడు.పోలీసుల వివరాలమేరకు ఎరడికెరకు చెందిన బోయకులస్తులు తనను కొట్టి అవమానించినందుకు మన స్తాపంచెంది వన్నూరుస్వామి తన ఇంటికివెళ్ళి ఉరివేసుకొని అత్మహత్య చేసుకొన్నట్టు యస్ఐ పరశురాముడు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ హస్పేటల్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.వన్నూరు స్వామికి ఇద్దరు కూతుళ్ళు,ఇద్దరు కుమారులు ఉన్నట్టు తెలిపారు.

## ఈ నెల 22న మండల సర్వసభ్య సమావేశం

**రాయదుర్గం రూరల్, మే 16 ప్రభాతవార్త:**

ఈ నెల 22వ తేదీన రాయదుర్గం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఎంపిడిఓఅల్లాబకాష్ ఓప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు తప్పకుండా హాజరు కావాలని, గత మూడు నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై తమతమ శాఖ వారిగా సమావేశంలో తెలపాల్సి ఉంటుందని, ఏ ఒక్కరు గైరహాజరైనా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన అధికారులకు ఆదేశించారు. అదే విధంగా గ్రామ పంచాయితీ పరిధిలో అందరూ సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

**రాయదుర్గం రూరల్, మే 16 ప్రభాతవార్త:**



గ్రామ ప్రజలకు నీరు అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలో టి.వీరాపురం గ్రామంలో తాగునీరు ఇబ్బందిగా ఉందని బుధవారం వార్త దినపత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు గురువారం స్పందించి నీటి పైప్‌లైన్‌ను మమ్మత్తు చేయించి గ్రామ ప్రజల నీటి దాహం తీర్చామని గ్రామ కార్యదర్శి ఎల్లక్క వార్త పత్రిక ప్రతినిధికి తెలిపారు. గ్రామంలో నీటి సమస్య ఉన్న విషయాన్ని గ్రామస్తులు వార్త దినపత్రిక ప్రతినిధికి సమాచారం అందించడంతో ఈ సమాచారం మేరకు ప్రతినిధి వార్తను ప్రచురించడంతో అధికారులు వెంటనే స్పందించి మా గ్రామంలో ఉన్న నీటి సమస్యను తీర్చినందుకు గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలపై గవర్నర్ జోక్యం అవసరం... ఆప్ జిల్లా కన్వీనర్ బాబు

**రాయదుర్గం, మే 16 ప్రభాతవార్త:**



ఆప్ జిల్లా కన్వీనర్ వెంకటరమణ బాబు

రాష్ట్రంలో ఎన్నికల అనంతరం అనంతపురం, పల్నాడు, రాయలసీమ జిల్లాల్లో జరుగుతున్న దాడులు దాష్టికాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వెంటనే రాష్ట్ర పోలీస్ శాఖ పరిపాలన యంత్రాంగంతో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ వెంకటరమణ బాబు కోరారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు. రాష్ట్రంలో గడిచిన మూడు రోజులుగా హింసాత్మక సంఘటనలకి అంతు లేకుండా పోయిందన్నారు. మాచర్లలోని రెంటాల, చంద్రగిరి, తాడిపత్రి, జమ్మలమడుగు, పలాస, మండల, అమల, కూడియా తదితర ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రజలపై జరిగిన దౌర్జన్యం దాడులు చూసి ప్రజలు విస్తుపోయారని, రాష్ట్రంలో ఇటువంటి దాష్టికాలు మంచివి కాదన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అభివృద్ధికి ఇటువంటి చర్యలు నష్టం చేస్తాయని, పార్టీల నేతలు బాగానే ఉంటారు కానీ కార్యకర్తలు పంతాలకు పోయి కుటుంబాల్ని పల్లె ప్రాంతాలు ప్రతిష్టను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా వ్యవస్థలన్ని అస్థవ్యస్తం చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిని ఎవరినీ విడిచిపెట్టకుండా పోలీసులు వ్యవహరించేలా గవర్నర్ అబ్దుల్ నజీర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పార్టీ శ్రేణులకు తగు సూచనలు చేసి, సున్నితమైన ప్రాంతాల్లో అల్లర్లు జరగకుండా చేయాలన్నారు. రాజకీయ పక్షాల పన్నాగంలో ప్రజలు పావులుగా మారకుండా ఉండాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## ఖరీఫ్ సీజన్లో విత్తన పంపిణికి సిద్ధం

**- జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు**

**పుట్టపర్తి టౌన్ మే 16 ప్రభాతవార్త**

ఖరీఫ్ సిజన్లో రైతులకు అవసరమయ్యే విత్తనాలు ఎరువులు సరఫరా చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోదని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు తెలిపారు.గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో వివిధ పంటల సాగుల విస్త్రీర్ణం 244763 హెక్టార్లు కాగా ఇందులో ప్రధాన పంట అయిన వేరుశనగ ఆదరణ వీస్త్రీర్ణం 174910 హెక్టార్లు ఉంటుందన్నారు.ఇందులో 100443 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనము సరఫరాకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.వేరుశనగ తో పాటు కందులు రాగులు పెసలు ఉలవలు 40% సబ్సిడితో సరఫరా జరుగుతుం దన్నారు.అలాగే జిల్లాకు అవసరమయ్యే ఎరువులు యూరియా డిఏపి, ఎంఓపి,కాంప్లెక్స్ తదితర ఎరువులు రైతులకు సరఫరా చేయడం జరుగు తుందన్నారు.రైతులు ఆయా గ్రామ సచివాలయంలో ఉన్న వ్యవసాయ అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## సూర్య ప్రభ చంద్రప్రభ వాహనాల్లో దర్శనమిచ్చిన చెన్నకేశవుడు

**ధర్మవరం రూరల్, మే 16 ప్రభాతవార్త**



చెన్నకేశవులు స్వామి

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 15వ తేది నుంచి 25వ తేది వరకు (11రోజులు) పాటు స్వామివారికి వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని ఆలయ ఈవో వెంకటేషులు తెలిపారు. ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకల్లో రెండవ రోజు బుధవారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి తొలిత పూజలు నిర్వహించారు. స్వామి వారు ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంలో ఆశీనులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ, ఉభయ దాతలు, భక్తాదులు రథాన్ని లాగి ప్రారంభించారు. దాతల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థ ప్రసాదాలతోపాటు దాతలకు ఘనంగా రథోత్సవ కమిటీ దాశెట్టి సుబ్రహ్మణ్యం సత్కరించారు. రథోత్సవ కమిటీ, అర్చకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికీ అన్ని సౌకర్యాలు కూడా కల్పించి వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామివారిని ఊరేగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతోపాటు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షణ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం రూరల్, మే 16 ప్రభాతవార్త**

ఏపిఎస్ ఆర్టిసి వారు గ్రామీణ, పట్టణ ప్రాంత వాహనాలకు శుభవార్త అందిస్తోంది. తమిళనాడు రాష్ట్రంలో తిరువణ్ణమలైలో వెలసి ఉన్న అరుణాచలేశ్వరుణ్ని పౌర్ణమి సమయంలో శివభక్తులు గిరి ప్రదర్శన చేసుకోవడానికి ఏపిఎస్ఆర్‌సిటి వారు సదా అవకాశం కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ.. ఈనెల 22 తేదిన ఉదయం 6 గంటలకు ధర్మవరం నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరి 23 తారీఖున కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, మీదుగా అరుణాచలం గిరి ప్రదక్షిణ దర్శనార్థం ఉంటుందని ఆయన తెలిపారు. ఒక మనిషికి రానుపోను చార్జీ 1400 రూపాయలు మాత్రమేనని అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసుకుని భక్తాదులు ఆర్టిసి బస్టాండ్‌లో రిజర్వేషన్ కౌంటర్ సదుపాయం కల్పించమని గిరి ప్రదక్షిణ చేసుకుని భక్తాదులు ఆర్టిసి బస్టాండ్ నుంచి రిజర్వేషన్ కౌంటర్ సదుపాయం కల్పించమని గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తాదులు సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 6303151302, 9959225859 నెంబర్లను సంప్రదించ వచ్చని ఆయ తెలియజేశారు.

## రైతుల రెన్యూవల్‌కు సహకరించండి

**అగళి, మే 16 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీసుకున్న పంట రుణాల రెన్యూవల్ కొనసాగుతోంది. బ్యాంకర్లు మాత్రం రైతుల నుంచి తాజా 1బిని అడుగుతున్నారు. కొంత మంది రైతులకు సంబంధించిన వారి భూములకే వెబ్ ల్యాండ్‌లో రైతుల పేర్లు లేకపోవడం, 1బిలు లేకపోవడంతో బ్యాంకుల్లో పంట రుణాలు రెన్యూవల్ కావడం లేదు. రెన్యూవల్ కాకపోతే రైతులే వడ్డీని కట్టాల్సిన పరిస్థితి. రైతులు ఎంత తీసుకుంటే అన్ని డబ్బులకు వడ్డీని మాఫీ చేయాలి కానీ, కేవలం లక్షలోపు రుణాలు తీసుకున్న రైతులు మాత్రమే రుణాలు మ ఆఫీ చేయడంతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో తీసుకున్న రుణాల రైతుకలు బ్యాంకర్లు కటేఆయించిన తేదీలలోపు రెన్యూవల్ చయాలి. అప్పుడు రైతులకు సంబంధించిన భూ వివరాలు వెబ్ ల్యాండ్‌లో లేకపోతే రెన్యూవల్ కావడం లేదు. ఒక్కో రైతుకు 4 ఎకరాలు ఉంటే, ఒక్కో సర్వే నెంబర్‌లో అర ఎకరా, ఎకరా, రెండు ఎకరా వరకు సర్వే నెంబర్లు ఉంటాయి. వెబ్ ల్యాండ్‌లో ఒక సర్వే నెంబర్ రైతు పేరు మీద 1బి వస్తుంది. మిగతా సర్వే నెంబర్లకు 1బిలు రావు. అప్పుడు రుణాలు రెన్యూవల్ కావు. 1బిలను సరి చేసుకోవడం కోసం రైతులకు సంబంధించిన అడంగల్ డూప్లికేట్ 1బి, ఆర్‌ఎస్ఆర్ కాపీ, ఒక లెటర్‌ను జత చేసి రెవెన్యూ కార ఆయలయంలో సమర్పిస్తే వీఆర్ఓలు పరిశీలించి ఆర్ఐ రిపోర్టురాసి డిప్యూటీ తహశీల్దారు ద్వారా, తహశీల్దారు లాగిన్‌కు వెళ్లి అక క్కడి సమస్యను సరిదిద్ది, రైతులకు సంబంధించిన భూ వివరాలను తహశీల్దారు సంతకం వేస్తే 1బిలు మీ సేవలో వస్తాయి. సదరు తాజా 1బిల వల్ల రైతుల బ్యాంకులో రైతులు తీసుకున్న రుణాలు మేనేజర్లు రెన్యూవల్ చేస్తారు. అందుకే రెవెన్యూ ఉద్యోగులు సకాలంలో స్పందించిరైతుల సమస్యలు పరిష్కరించాలని రైతన్నలు కోరుతున్నారు.

## ఎలాంటి సంఘటనలకు పాల్పడవద్దు - ఎస్ఐ

**అగళి, మే 16 ప్రభాతవార్త**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

పోలింగ్ ముగిసిం దని గ్రామాల్లో రచ్చబం డ వద్ద, టీ స్టాళ్ల వద్ద హోటళ్ల వద్ద కూర్చుని ఎన్నికల సరళిపై వివా దాలు చేసుకోవడం, కొట్లాడటం, అసాంఘీక కార్యకలాపాలకు పాల్ప డటం లాంటివి చేయ రాదని ఎస్సై వీరేష్ దాసేగౌడన పల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. బెట్టింగ్‌లకు పాల్పడటం, గొడవలుచేసుకోవడం, ఇలాంటివాటికి పాల్పడకూడదని ఎన్నికల నియమావ ళి ఇప్పటికి అమలులోఉందని, దీంతోపాటు 144సెక్షన్ అమల్లో ఉందన్నా రు. జూన్ 4వ తేది ఎ న్నికల కౌంటింగ్ జరిగే వరకు గ్రామాల్లో ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా ఉండాలని ఎస్సై ప్రజలకు సూచించారు.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభం

**కనగానపల్లి, మే 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరాలను గ్రంథాలయ అధికారి గోవిందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకంపై బాల దశ నుంచే మక్కువ పెంచుకుని పుస్తకాలు చదివించడం, ఉపాధ్యాయులు రామాంజినేయులుచే స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథ్స్ కథలు చెప్పించడం కథల పుస్తకాలు చదివించడం వారిలోని సృజనాత్మకత పెంపొందించేలా డ్రాయింగ్, డాన్స్, చెస్, యోగ ఆటలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి డి.గోవిందు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాలు ప్రతిరోజు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని ఈ సమ్మర్ క్యాంప్ శిబిరాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టింబక్ట్ కలెక్టివ్ ఆధ్వర్యంలో పిల్లలకు చిగురు వేసవి క్యాంపు కార్యక్రమాలు

**చెన్నేకొత్తపల్లి, మే 16 ప్రభాతవార్త**



వేసవి క్యాంపు కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యాలు



మండల కేంద్ర మైన చెన్నేకొత్తపల్లి టింబక్టివ్ కలెక్ట్ ఆధ్వ ర్యంలో చెన్నేకొత్తపల్లి సివైఆర్‌సి సెంటర్‌లో వేసవి సెలవులు సందర్భంగా టింబక్టు కలెక్టివ్ నిర్వహణలో భాగమైన చిగురు కార్యక్రమం గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నేకొత్తపల్లి మండ లంలోని స్థానిక సివైఆర్‌సి సిఎఐఆర్సిలో 10 రోజులపాటు వేసవి క్యాంపు నిర్వహించి క్యాంపు ముఖ్య ఉద్దేశం ప్రస్తుత పిల్లలందరూ సెల్ ఫోన్ల మీద ఆసక్తి చూపుతున్నారని పిల్లల్లోని సృజనాత్మకత మనోవికాసాన్ని పెంపొందించ డం కోసం పలు రకాల యాక్టివిటీస్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఆటలు పాటలు క్రాఫ్ట్ బంకమట్టితో బొమ్మలు డ్రాయింగ్ పెయింట్ ఆర్గామి పేపర్ క్రాఫ్ట్ కులాజ్ వర్క్ మొదలైనవి పిల్లలతో నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జ్ అలివేలమ్మ, మ ండల కార్యకర్త పోతులయ్య, సురేంద్ర, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వయోజన క్షయ గుండె వ్యాధులపై అవగాహన



క్షయ వ్యాధి నివారణ టీకాలను వేస్తున్న వైద్య సిబ్బంది

**సత్యసాయి జిల్లా (వైద్య) మే 16 ప్రభాతవార్త**

అడల్ట్ బిసిజి ప్రపంచ డెంగ్యూ దోత్సవం కార్యక్ర మంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిధిలోని గురువా రం జిల్లా వైద్య ఆరోగ్యశాక అధికారి డాక్టర్ మంజులవాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడల్ట్ డిసిజి వ్యాక్సిన్ వలన క్షయ వ్యాధి రాదని తెలిపరు.గత ఐదు సంవత్సరాలలో టీబి వచ్చి తగ్గిపొయిన వాళ్ళు 60 ఏళ్ల నిండిన వాళ్ళు పోగ త్రాగే వారు షుగర్ వ్యాధి ఉన్నవాళ్ళు శరీర ద్రవ్యరాశి సూచిక ఎత్తుకు తగ్గ బరువు లేక 18 ఏళ్ల కన్నా తక్కువ వయసు ఉండేవారు టివి రొగులతో సన్నిహిత సంబందాలు కలవారు ఈ వ్యాక్సిన్‌ని తప్పనిసరిగా వేసుకోవాలని కొరారు.అనవతరం ప్రపంచ డెంగ్యూ దినోత్సవం పై అవగాహన ఏర్పాలు చేసి ప్రజలు ఆరోగ్యవంతమైన జివనం సాగించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకొవాలని వ్యక్తి గత శుభ్రత పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకురుతుందని తెలిపారు.దోమ పుట్టకూడదని దోమ తిను ప్రమాదం దోమతెరలు వాడండిఇ దొమకాటు నివారించండి నిటీ నిల్లలు దోమలకు ఆవాసాలు వేపాకు పొగ దోమలకు సెగ అని తెలియజేసి మలేరియా,డెంగ్యూలను తరిమి కోడదాం అని పిలవునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కూల్లాయప్ప వైద్యాధికారి డాక్టర్ జోత్స్నా,సిహెచ్ఓ నగేష్,తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్రావతిలో సాయి భక్తుల శ్రమదానం

**పుట్టపర్తి రూరల్ మే 16 ప్రభాతవార్త**



చిత్రవతి నదిని శుభ్ర పరుస్తున్న సాయి భక్తులు

ప్రముఖ ఆధ్యా త్మిక కేంద్రమైన పుట్టపర్తి సత్యసాయి నడయాడిన పవిత్ర చిత్రావతి నదిలో విశాకపట్నం,అనకా పల్లికి చెందిన సాయి భక్తులు శ్రమదానం నిర్వహించారు. గురువారం 50మంది సాయి సత్యసాయి భక్తులు సాయిసేవకు పుట్టపర్తి విచ్చేసి చిత్రవతి నదీతీరంలోని వ్యర్థలను,చెత్తా చెదారాలను,పిచ్చి మొక్కలను తొలంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలొ ప్రతి ఏడాది పుట్టపర్తికి వస్తారని సత్యసాయి నడయాడిన పుట్టపర్తి చిత్రవతి నదిని తమ వంతుగా సుందరంగా ఉంచడంలో ప్రయత్నంగా ఇలా శుభ్రం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

**పుట్టపర్తి రూరల్ మే 16 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్

వైసిపి నాయకుల దౌర్జన్యా లకు భాది తులైన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామని శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ తెలిపారు. ఆయన గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని పెదపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ నెల 13 న ఓటింగ్ సందర్భంగా పెదపల్లి గ్రామంలో పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి దాడికి పాల్పడిన సంఘటన తెలుసుకొని ఆయనను అతని స్వగృహములో గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ మారు అధైర్య పడవద్దని అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని రాబోవు ప్రభుత్వ కూటమిదేనని వీరి ఆటలు ఇక సాగవని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, మురళి, మహనంద,తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**లేపాక్షి, మే 16 ప్రభాతవార్త**



సమీక్షిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

మండలంలోని చోళసముద్రం సమీపంలో వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మూడంచల భద్రతపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్‌వెంట పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభారత్, పుట్టపర్తి నియోజకవర్గం ఆర్ఓ భాగ్యరేఖ, ధర్మవరం నియోజకవర్గం ఆర్ఓ వెంకటశివసాయిరెడ్డి, లేపాక్షి తహశీల్దార్ బాలనరసింహులు, తదితరులు వున్నారు.

### అయ్యా... మున్సిపల్ కమీషనర్ గారూ

## త్రాగునీటి సరఫరాలో కలుషితం తగునా...

**- ప్రజలను అనారోగ్యం పాలు చేయడం తగదు**

**గుంతకల్లు, మే 16 ప్రభాతవార్త**



మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అయిన దుర్గంధంతో కూడిన కలుషితనీరు

పట్టణంలో త్రాగునీటి సరఫరాలో దుర్గంధంతో కూడి కలుషితంగా ప్రతి వార్డులో సరఫరా చేస్తున్న తీరు పట్ల ప్రజలు విస్తుబోతునారు. తమ ప్రాణాలతో చెలగాటం, తమ ఆరోగ్యం సురక్షితం కాకుండా అనారోగ్యం పాలుకు దోహదకారిగా తమతమ కొళాయిలలో సరఫరా చేస్తున్న కలుషితంగా మురుగు దుర్గంధం వెదజల్లుతున్న తీరే నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు లేకపోలేదు. గత ంలో కూడా రంగు నీళ్లుగా కలుషిత నీటిని విడుదల చేస్తూ ప్రజల ప్రాణహానిగా తలపెట్టిన వైనంలో ఓ సంచలనంగా గత మున్సిపల్ కమీషనర్ బండిశేషన్న విధులలో చోటుచేసుకుంది. ప్రస్తుతం అదే తీరును గుర్తుకు తెస్తున్న తీరులో గత రెండు మూడు రోజులుగా పట్టణంలో సరఫరా చేస్తున్న నీరు అదే తీరును తలపిస్తుండటం చాలా భాధగా ఉందని, పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం గుంతకల్లు పురపాలక సంఘం కమీషనర్ గారూ... మీకు తగునా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత రెండు మాసాలుగా భానుడి ప్రతాపం విలయ తాండవంగా ఉన్న తీరులో గత వేసవి కాలంలో ఇలాంటి దుస్థితి కల్పించిన వైనంలో అటు పాలకులు, ఇటు అధికారులు చోద్యం చూస్తూ కలుషిత నీటి విడుదలలో కుంటిసాకులుగా పలికిన మాటలు వారి విధుల నిర్వహణ భాధ్యతలలో పూర్తి నిర్లక్ష్యం చేసిన తీరులో నీటి సరఫరాలో ట్యాంకులో మరమ్మత్తుల లేమి, నీటి శుద్ధత విషయంలో ప్లాంట్‌లో ఫిల్టర్‌బెడ్ మార్పులు చేపట్టక అలసత్వం తీరులో కాంట్రాక్టర్ బిల్లులు స్వాహా చేసిన తీరుందన్న ఆరోపణలు వినిపించాయి. కాని అధికారులు చేసిన ప్రకటనలు అవాస్తవాలుగా తేలిన వైనం ఉందని స్థానికంగా గుసగుసలు వినిపిస్తుండటం గమనార్హం. అలాంటి పొరబట్లకు తావిచ్చే తీరులో ప్రస్తుతం అదే తీరులో పట్టణంలోని వీధులలో ఆయా కాలనీవాసుల కొళాయిలలో కలుషిత నీరు విడుదల చేస్తుండటం పట్ల అధికారుల పనితీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా అటు అధికారులు, ఇటు పాలకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం తీరులో వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తుండటం తగదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కలుషిత నీటి విడుదల నిర్మూలన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భక్తి ప్రపత్తులతో " హజ్ " యాత్ర విజయవంతం కావాలి

**- అంజుమన్ - ఎ - ఇస్లామియా గుంతకల్లు కమిటీ**

**గుంతకల్లు అర్బన్, మే 16 ప్రభాతవార్త**



హజ్ యాత్ర ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న హాఫీజు

గతం నుండి ప్రస్తుతం వరకు ప్రతి యేడాది ముస్లీమ్‌లు పరమావధిగా ఎంతో భక్తి ప్రపత్తులతో పరమ పవిత్రంగా " హజ్ " యాత్రను చేపట్టడం పరిపాటి. ఈ యేడాది గుంతకల్లు నుండి పలువురు ముస్లీమ్‌లు హజ్



హజ్ యాత్ర విజయవంతంకై ప్రార్థనలు చేస్తున్న యాత్రికులుతో పాటు పలువురు కమిటీ సభ్యులు

యాత్రకు ఉపక్రమిం చారు. ఈక్రమంలో గురువారం గుంతకల్లు అంజుమన్ - ఎ - ఇస్లామియా కార్యాల యంలో సదరు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హాఫీజులు ఖలీలుల్ రహమాన్, ఇస్మాయి ల్, మన్నన్‌సాబ్ తదితరులు హజ్ యాత్రకు ఉపక్రమించిన వారికి యాత్రలో పాటించాల్సిన నియమాలుతో కూడిన ఆచరణపై విపులంగా వివరిస్తూ హజ్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తదుపరి ప్రజలు తమతమ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని, దైవం సహకారంతో వారి హజ్ యాత్ర విజయవంతం కావాలంటూ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం హజ్ యాత్రికులను శాలువాలతో పాటు పూలమాలతో సత్కరిస్తూ శుభాకాంక్షలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జాఫర్, గౌరవాధ్యక్షుడు హాజి టిఎస్ అబ్దుల్ రహిమాన్, సహాయ కార్యదర్శి డి.అబ్దుల్‌వహాబ్‌లతో పాటు గౌరవసభ్యులు వలిభాషా, ఆర్‌డిజి భాషా,షాషావలి,అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-విద్యుత్‌శాఖ ఉరవకొండ డీఈఈ ఐ.రవిచంద్రశేఖర్**

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త**

132కేవీ గుత్తి-గుంతకల్లు ఫీడర్‌లో విద్యుత్ తీగల మార్పిడి కారణంగా ఈనెల 18న శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు ఉరవకొండ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఉరవకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.రవిచంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరవకొండ, విడపనకల్లు, కణేకల్లు మండలాల పరిధిలోని 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాన్నం తరువాత యధావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుందని అన్ని కేటగిరిల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని డీఈఈ కోరారు.

03ATP27_03ATP27.qxd 16-05-2024 PM 11:05 Page 1



# కర్ణాటక వార్తలు

## కర్నాటక నందిని పాల సమాఖ్య టి20 వరల్ట్‌కప్ పోటీల్లో స్కాట్లెండ్ ఐర్లాండ్ జట్లకు ప్రాయోజకత్వం

### – ముఖ్యమంత్రి సిద్దరామయ్య

బెంగళూరు,మే16,ప్రభాతవార్త ప్రతినిధి



టి20 వరల్డ్‌కప్ లో నందినీ పాలసమాఖ్య స్పాన్సర్‌షిప్ గురించి చెబుతున్న సిఎం సిద్దరామయ్య

కర్ణాటక సహకార పాల సమాఖ్య నందిని బ్రాండ్‌పే రిట దేశ విదేశాల్లో పేరు పొందటంతో తాజాగా నందిని సంస్థ టి20 వరల్డ్ కప్‌లో స్కాట్లండ్ ఐర్లాండ్ జట్లకు స్పాన్సర్‌షిఫ్ చేసింది. సర్కారు పాల సమాఖ్య అంతర్జాతీయంగా క్రీడలను ప్రోత్సహించేందుకు విదేశీ జట్లకు స్పాన్సర్‌షిఫ్‌చేయటం అభినందనీయమని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన ఈమేరకు నందిని గురించి సందేశం విడుదల చేశారు.నందిని బ్రాండ్ పాల ఉత్పత్తులు వియట్నాం,మలేషియా సింగపూర్,అమెరికా దుబాయ్, యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ దేశాల్లో పేరు పొందాయని తెలిపారు.ఈ సంస్థ ఇపుడు అంతర్జాతీయ టి20 వరల్డ్‌కప్ పోటీలకు స్పాన్సర్ చేసి కర్ణాటక కీర్తిని అంతర్జాతీయంగా ప్రచారం చేయటం సంతోషకరమని సిఎం చెప్పారు.

## హాసన్ జిల్లాలో చెరువుపడి నలుగురు చిన్నారులు మృతి

హాసన్,మే16,ప్రభాతవార్త ప్రతినిధి

హాసన్ జిల్లా అలూరు తాలూకా కదాలు గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్తిగె గ్రామంలో గురువారం ఉదయం నలుగురు చిన్నారులు చేపలవేటకు వెళ్లి చెరువులోని మునిగిపోయి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముత్తిగె గ్రామానికి చెందిన 13 సంవత్సరాల వయస్సున్న నలుగురు విద్యార్థులు పృథ్వీ, సాత్విక్, జీవన్,విశ్వ ఉదయం చేపలు పట్టేందుకు వలలు తీసుకుని అక్కడి సమీపంలోని చెరువు వద్దకు వెళ్లారు.చేపల వేట కోసం నీటిలోకి దిగిన విద్యార్థులు అక్కడి బురద వలన లోనికి జారిపోయారు. చెరువు నీటిలో మునిగి ఈ నులగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ సమాచారం తెలుసుకున్న ఆలూరు పోలీసులు స్థలానికి వచ్చి జాలర్లును పిలిపించి బాలల మృత దేహాల కోసం గాలించారు. ఈమేరకు కేసు నమోదు అయ్యింది.

## భార్యను బెదిరించేందుకు ఉరేసుకునే నాటకం ఆడి మృత్యువాత పడిన యువకుడు

బెంగళూరు,మే16,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరులో గురువారం ఒక యువకుడు తన భార్యను బెదిరించేందుకు ఉరేసుకునే నాటకంఆడి చివరకు ఉరికి బలైన ఉదంతం ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక బాగలకుంటలో ఒక ప్రవేట్ జిమ్‌ను నిర్వహిస్తున్న జిమ్ ట్రైనర్ అమిత్‌కుమార్ (28)కు కొద్ది సంవత్సరాల కిందట వివాహం జరిగింది.ఇతడు బీహార్‌కు చెందిన వాడు. ఈమధ్య తరచుగా తన భార్యతో గొడవలు పడుతున్నాడు. భార్య తన మాట వినకుండా నిత్యం మొబైల్ ఛాటింగ్‌లో మునిగిపోవటంతో విసుగుచెందిన ఈ యువకుడు గురువారం కూడా భార్యతో గొడవపడ్డాడు. తనతో సంసారం చేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానని భార్యను బెదిరించాడు. సదరు మహిళ ఇతడిని పట్టించుకోక పోవటంతో ఆగ్రహించిన యువకుడు తన రూములో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంటునట్లు బెదిరించాడు.పనిలో పనిగా తాను ఆత్మహత్య చేసుకునే సంగతిని విడియోలో చిత్రీంచుకుంటూ భార్యను బెదిరించాడు.ఈ సమయంలో అతడు నిలుచున్న స్టూల్ పక్కకి ఒరిగిపోవటంతో నిజంగానే అతగాడు ఫ్యానుకు ఉరితీసుకుని మృతి చెందాడు.పోలీసులు స్థలానికి చేరుకుని యువకుడి మృతి దేహాన్ని కిందికి దించి పరిశీలించారు.ఈ మేరకు కేసు దాఖలైంది.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, మే 15 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కీర్తన, డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్స వంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తన మాట్లాడ ుతూ ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. డెంగ్యూ జ్వరం అతి సాధారణ జ్వరం మాత్రమే భయపడాల్సిన పనిలేదన్నారు. ఈ వ్యాధి మంచినీటిలో పెరిగే ఏడేస్ దోమ కుట్టం ద్వారా ఒకరి నుండి మరొకరికి వస్తుందన్నారు. లక్షణాలు కండ్ల నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు రావడం, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరం వస్తుం దన్నారు. ఒకసారి అపస్మారకస్థితి ప్రమాదస్థాయికి చేరడాన్ని డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అని పిలుస్తారన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఇంటిపైన వున్న నీళ్ల ట్యాంకులు, ఇంటి పరిసరాల్లో వుండే నీటి కుండలు, నీటి తొట్టెలు మీద మూతలు కప్పి వుంచాలన్నారు. పనికి రాని రబ్బరు టైర్లు, కూలర్లు, నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మినారాయణమ్మ, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, ఎస్.రాము, ఫార్మసిస్ట్ బాబూరావు, ల్యాబ్ టెక్నీషియన్ హరి, స్టాఫ్ నర్సు రేష్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడగుజిల్లాలో మంత్రి పరమేశ్వర పర్యటన బాలిక కుటుంబానికి సాంత్వన

కొడగు,మే16,ప్రభాతవార్త ప్రతినిధి



బాధితుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర

కొడగుజిల్లాలోని సూర్లబ్బి గ్రామంలో ఇటీవల ఒక మైనర్ బాలిక వయస్సు పైబడిన వ్యక్తిని పెళ్లాడేందుకు నిరాకరించటంతో హత్యకు గురైంది.మీనా అనే పదో తరగతి చదివే విద్యార్థిని కోదండ అనే 35సంవత్సరాల వ్యక్తి తలనరికి తలతో పరారవ్వగా పోలీసులు అరెస్టు చేశారు.ఈగ్రామానికి గురువారం హోంమంత్రి పరమేశ్వర వెళ్లి బాధిత కుటుంబానికి సాంత్వన పలికారు.దుండగుడిని ఇప్పటికే అరెస్టు చేశామని అతడిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు.అక్కడ కుంబారగడిగె గ్రామం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో ఇటీవల పలుచోట్ల ప్రేమఉన్మాదంతో పేట్రేగిపోతున్న యువకులు అమాను షంగా యువతులు విద్యార్థినులను హత్యచేస్తున్నారని చెప్పారు.ఇవి పథకం ప్రకారంజరిగినహత్యలుకావన్నారు.క్షణికావేశంలో జరిగినహత్యలని అన్నారు. ఇలాంటి ఘటనలు తిరిగి సంభవించకుండా పోలీసులు కఠిన చర్యలు తీసు కుంటున్నారని చెప్పారు.బాధితులకు సర్కారు సాయం అందిస్తుందన్నారు. మంత్రి వెంట కొడగు ఇంఛార్జీ మంత్రి బోసురాజు పాల్గొన్నారు.

## బెంగళూరులో గొంతుకోసి పియుసి విద్యార్థిని హత్య

### – కుటుంబీకులు ఆరోపణ

బెంగళూరు,మే16,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరం దక్షిణభాగంలోని ఉత్తరహళ్లి పరిధిలోని సుబ్రమణ్యపురలో గురువారం ఉదయం ఒక పియుసి విద్యార్థినిని గొంతుకోసి బాత్‌రూంలో పడిఉండటాన్ని ఆమె తల్లి చూసింది. తన కూతురు ప్రభుద్యా(21)ను ఎవరో దుండగులు బాత్‌రూం వెనుకతలుపు వైపు నుంచి వచ్చి గొంతుకోసి పరారయ్యారని విద్యార్థిని తల్లి ఆరోపించింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రభుద్యా అక్కడి పియు కాలెజిలో రెండోసంవత్సరం పియుసి చదువుతోంది.ఇవాళ ఉదయం స్నానం కోసం బాత్‌రూమ్‌లోనికి వెళ్లిన తన కూతురు గొంతుకోసిన స్థితిలో శవమై పడిఉండటాన్ని చూసిన విద్యార్థిని తల్లితండ్రులు పోలీసులపై శాపనార్థాలు పెట్టారు.బెంగళూరులో యువతులు విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు.ఈమేరకు సుబ్రమణ్యపుర పోలీసు స్టేషనులో కేసు నమోదు అయ్యింది.యువతి గొంతుకోసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని మొదట అనుమానించినా కూడా ఆతరువాత బాత్‌రూమ్ వెనుకతలుపులు తెరిచి ఉండటాన్ని పరిశీలిస్తే ఇది హత్య అని తెలుస్తోందని స్థానికులు చెప్పారు ఇది హత్య అని ఆరోపించారు.విద్యార్థిని హత్య జరిగిన స్థలానికి పోలీసు అధికారులు హాజరై పరిశీలించారు.

## కర్ణాటక ఎంఎల్సీ లకు నామినేషన్లు వేసిన కాంగ్రెస్ అభ్యర్థులు

శివమొగ్గ,మే16,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటక నైరుతీ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ ఎంఎల్‌సీగా ఆ పార్టీ ప్రతినిధి ఆయనూరు మంజునాథ్, నైరుతీ ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎంఎల్‌సీకు కెకె.మంజునాథ్ గురువారం నామినేషన్లు వేశారు. వీరివెంట విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప పాల్గొన్నారు. నామినేషన్లు వేసిన తరువాత మంత్రి మాట్లాడతూ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో శివమొగ్గ సీటుకు పోటీ చేసిన గీతా శివరాజ్‌కుమార్ భారీ మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. ఇదే విధంగా ఎంఎల్‌సీ ఎన్నికల్లోను కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువ గ్రాడ్యుయేట్ల కోసం యువనిధి పథకాన్ని అమలు చేస్తోంది.ఈ పథకంలో అయిదు లక్షల మంది యువ గ్రాడ్యుయేట్లకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు.ఇప్పటివరకు 1.5లక్షల మంది గ్రాడ్యుయేట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఈసారి కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టభద్రుల మద్దతు కొనసాగుతుందన్న నమ్మకం తనకు ఉందని చెప్పారు.

## శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు

యల్లనూరు, మే 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూత నంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చన లు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడా హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బా బాను దర్శించుకుని పూజలు చేశారు. సాయ ంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

## లక్ష్మీనరసింహుని హుండీ ఆదాయం రూ.22.84 లక్షలు

### -127 రోజులకుగాను సమకూరిందన్న ఈఓ



హుండీలోని నగదును లెక్కిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనర సింహ స్వామి హుండీ ఆదా యం 22,84,123 రూపాయలు సమకూరిందని ఆలయ కార్యని ర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. గురు వారం ఆలయం లోని శ్రీవారి 6 శాశ్విత హుండీ లను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి నార్పల గ్రూప్ టెంపుల్స్ ఈఓ జి.రంగముని సమక్షంలో తెరిచి గడిచిన 127 రోజులకుగాను భక్తులు



పర్యవేక్షిస్తున్న ఈఓ, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ తదితరులు

స్వామివారికి సమర్పించిన కానుకలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందని వివరించారు. హుండీ లెక్కింపులో గుంతకల్లుకు చెందిన హనుమాన్ సేవా సమితి సభ్యులు, పెన్నహోబిళం పోలీస్ ఔట్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

### -పట్టణంతోపాటు గ్రామ గ్రామాణ అవగాహన ర్యాలీలు




అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవం గురువారం ఉరవకొండ మండల వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర యంలో నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు కొనసాగాయి. ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజీ, డాక్టర్ గంగాధర్ నేతృత్వంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ జరుగగా మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండ రామిరెడ్డి పాల్గొన్నారు. కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ పి.వి.అనికేత్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించగా, రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సీహెచ్ఓ నాగరంగయ్య ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. రాకెట్లలో జరిగిన కార్య క్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్లు ముకుంద, ఏఎన్ఎం పద్మావతి, హేమలత, పి.కౌకుంట్లలో జరిగిన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, ఎంపీహెచ్ఈఓ గోవిందు, హెల్త్ సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, మే 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యా ధికారి డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవ గాహన సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసు కో వాల్సిన జాగ్రత్తలను తెలియ చేశారు. ఈడిస్ దోమ కాటు వల్ల వచ్చే ఈ వ్యాధి అత్యంత ప్రమా దకరమన్నారు. అందుకే ప్రజలరు అప్రమత్తంగా వుండాలన్నారు. తదుపరి ర్యాలీ నిర్వ హించారు. దోమ పుట్టకూడదు – దోమ కుట్టకూడదు, దోమ తెరలను వాడ ండి – దోమ కాటు నుండి రక్షణ పొందం డి, దోమకాటు పెను ప్రమాదానికి ముప్పు, నిల్వ నీరు – దోమలకు ఆవా సాలు, ప్రతి శుక్రవారం – డ్రైడే పాటించండి, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఫకృద్దీన్, సూపర్‌వైజర్లు ఇర్ఫాన్‌బాషా, నాగమ్మ, స్టాఫ్ నర్సు రేవతి, ల్యాబ్ టెక్నీ షియన్ గాయత్రి, ఫార్మశీ ఆఫీసర్ రామునాయక్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## హుబ్బళ్ళి అంజలీ హంతకుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

### - మఠాధీశుల డిమాండ్

హుబ్బళ్ళి,మే16,ప్రభాతవార్త ప్రతినిధి

హుబ్బళ్ళిలో బుధవారం పాశవికంగా హత్యకు గురైన అంజలీకు సరైనా న్యాయం దక్కాలంటే సదరు హంతకుడిని సర్కారు వెంటనే అరెస్టు చేసి ఎన్‌కౌంటర్ చేయాలని పలువురు మఠాధీశులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈమేరకు గురువారం ధార్వాఢ జిల్లా దింగాలేశ్వర స్వామీ అంజలీ నివాసానికి వెళ్లి బాధితురాలి కుటుంబీకులకు సాంత్వన చెప్పారు.హుబ్బళ్ళి లో కేవలం నెలరోజుల వ్యవధిలో ఇరువురు యువతుల హత్య జరగటం శోచనీయమని చెప్పారు.సర్కారు నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగాశిక్షించాలని డిమాండ్‌చేశారు.హుబ్బళ్ళి ప్రాంతంలో ఇలాంటి ఘటన లు యువతులతల్లితండ్రులను భయభీతులను చేస్తున్నాయని చెప్పారు. సర్కారు ప్రజలక రక్షణకల్పించాలని డిమాండ్‌చేశారు.హుబ్బళ్ళిలో గురువా రం కూడా ప్రజలు అంజలీ హత్యకు నిరసనగా ధర్నా నిర్వహించారు. నిందితుడిని వెంటనే ఎనకౌంటర్‌లో శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## హేమావతి ఎక్స్‌ప్రెస్ లింక్ కాలువ ప్రాజెక్టు రద్దుచేయాలి

తముకూరు,(గుబ్బి),మే16,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు గ్రామీణజిల్లాలోని మాగడి తదితర ప్రాంతాలకు హేమావతి నదీ జలాలను అందించేందుకు సర్కారు ప్రారంభించే హేమావతి ఎక్స్‌ప్రెస్ లింక్ కాలువ ప్రాజెక్టను వెంటనే రద్దు చేయాలని కోరుతూ తూమకూరుజిల్లా గుబ్బి పట్టణంలో గురువారం బృహత్ రైతుల ప్రతిఘటన సమావేశం జరిగింది.దీంట్లో తురువెకెరె జెడిఎస్ ఎంఎల్ఏ హెచ్‌టి.కృష్ణప్ప పలువరు వీరశైవ లింగాయత మఠాల స్వామీజీలు పాల్గొన్నారు.తుమకూరు జిల్లాలోని గుబ్బి తిపటూరు,తురువెకెరె,తమకూరు,కుణిగల్ తాలూకాలకు సాగునీరు త్రాగునీటిని అందిస్తున్న హేమావతి కాలువ నుంచి తాజాగా బెంగళూరు గ్రామీణజిల్లాలోని మాగడి తాలూకాకు నీరందించేందుకు ప్రభుత్వం చాలా అవసరంతో హేమావతి ఎక్స్‌ప్రెస్‌లింక్ కెనాల్ ప్రాజెక్టను రూపొందించింది. దీనికి సంబంధించి ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భారీ నీటిపారుదలశాఖ మంత్రి డికె.శివకుమార్ కుణిగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో హేమావతి లింక్‌కెనాల్ తీసుకువస్తామని హామి ఇవ్వటం ఇపుడు పెద్ద రాద్ధాంతానికి కారణమైంది.హేమావతి జలాలను తుమకూరు జిల్లా సరిహద్దుల వరకు కొనసాగించాలే తప్పా ఈనీటిని వేరే తాలూకాలకు ఇవ్వకూడదని జెడిఎస్ ఎంఎల్ఏ కృష్ణప్ప డిమాండ్ చేశారు.బెంగళూరు ప్రజలకు కావాలంటే మేకెదాటు ప్రాజెక్టను అమలుచేయండి.దీనికి తమ జిల్లా నుంచి పదివేల మంది రైతులను ఆందోళనకు పంపుతామని కృష్ణప్ప చెప్పారు. హేమావతి నీటిని వదలబోమని చెప్పారు.దీనికి మద్దతుగా వీర శైవ లింగాయత మఠాల స్వాములు నిలబడ్డారు.హేమావతి జలాలను బెంగళూరు పాలు కానివ్వబోమని వారంతా చెప్పారు.

## విధానపరిషత్ ఎన్నికల్లో ఓటర్లకు పంచేందుకు గిఫ్టులను స్వాధీనం :ఎన్నికల సంఘం

బెంగళూరు,మే16,,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు దక్షిణ పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటర్లకు ఎర వేసేందుకు గిఫ్ట ప్యాకెట్లను సిద్ధంచేసిన గోడౌన్‌పైన గురువారం ఆనేకల్ బిజెపి కార్యకర్తలు దాడిచేసి వెలికి తీయటంతో ఎన్నికల అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆనేకల్‌తాలూకా తిరుమగొండనహళ్లిలోని డిటిడిసి గోడౌన్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లకు పంచేందుకు సిద్ధంచేసిన గిఫ్ట ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.సదరు ప్యాకెట్లపైన ఆర్‌జి అని రాసి ఉంది.ఇది కాంగ్రెస్ అభ్యర్థి రామోఈగౌడకు చెందిన గిఫ్ట ప్యాకెట్లని బిజెపి నాయకులు ఆరోపించారు.ఈమేరకు ఎన్నికల సంఘం అధికారులు కేసు బుక్‌చేశారు.

## తుమకూరు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో కుణిగల్ ఎఎస్ఐ మృతి

తుమకూరు,మే16,ప్రభాతవార్త ప్రతినిధి

తుమకూరు జిల్లా కుణిగల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై వెంకటేశ్ గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈయన గురువారం సాయంత్రం డ్యూటిలో ఉంటూ నగరం బయట చెక్‌చేసేందుకు వెళ్లగా వెనుకనుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం అధికారి వాహనాన్ని ఢీకొట్టి అదే వేగంతో ముందుకు వెళ్లిపోయింది.వాహనం ఢీకొట్టిన వేగానికి స్పృహతప్పిపోయి రోడ్డు పక్కన పడిఉన్న పోలీసు అధికారిని స్థానికులు బెళ్లూరులోని ఆదిచుంచనగిరి ఆసుపత్రిలో చికిత్సకోసం చేర్చగా అక్కడ ఆయన మృతి చెందాడు.పోలీసులు కేసు నమోదు చేసుకుని అధికారిని ఢీకొట్టిన వాహనం కోసం గాలిస్తున్నారు.

## ప్రవేశ పరీక్షల్లో విజన్ విద్యార్థుల విజయకేతనం


మంజుభార్గవి,


వేణు

యాడికి, మే 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవా రం వెల్లడించిన ఫలితాల్లో 4వతరగ తి ప్రవేశ పరీక్షల్లో పి.పురుషోత్తం 50/49 మార్కులతో 13వర్యాంకు, రమ్యశ్రీ 48 మార్కులతో 29వ ర్యాంకు, ఉషస్వని 47 మార్కులతో 79వ ర్యాంకు, వరుణ్ 46 మార్కు లతో 78వ ర్యాంకు, సాదియా 44 మార్కులు, హర్షియ 44 మార్కులు, నివేదిత 44 మార్కులు, సంకీర్తన 44 మార్కులు, చరిత 42 మార్కులు, వర్షిణి 42 మార్కులు, కళ్యాణ్ కృష్ణ 42 మార్కులు, జయ వర్ధనే 41 మార్కులు, జ్యోతి 41 మార్కులు, దీక్షిత 40 మార్కులతో అత్యు త్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. ఏపి రెసిడ న్షియల్‌లో సీట్లు సాధించిన ఆఫ్రిన్, అనుష, గురుకుల ప్రవేశపరీ క్షలో విద్యార్థి నులు, అఫ్రిన్, అనుష అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గుత్తి, వాయ ల్పాడులో సీట్లు సాధించారు.

ఇంటర్ ప్రవేశ పరీక్షలో విజన్ విద్యార్థులు ప్రభంజనం :

ఏపిఆర్‌జెసిలో విజన్ విద్యార్థులు తమ హవాను కొనసాగించారు. కీర్తన స్టేట్ 50 ర్యాంకును, హేమలత 104 మార్కులతో 529 ర్యాంకును, 98 మార్కులతో మంజుభార్గవి, 93 మార్కులతో లహరి, 91 మార్కులతో శరణ్య, 87 మార్కులతో ముని, వేణు, రాయలసీమ జోనల్ స్థాయిలో సీట్లను సాధించి కౌన్సిలింగ్‌కు ఎంపికయ్యారు.

ఎంజెపిఎపి ఎంట్రెన్స్‌లో విజన్ విద్యార్థుల సత్తా : కీర్తన స్టేట్ 2వర్యాం కును, లహరి స్టేట్ 8వ ర్యాంకుతో జిల్లా స్థాయిలో 1వర్యాంకును సాధిం చారు. వీరితో పాటు ముని జిల్లా 7వ ర్యాంకు, మాధురి 6వర్యాంకు, మెహరోన్ 13వర్యాంకు, సాయిశ్రీ 35వ ర్యాంకు సాధించారు. పరీక్ష ఏదైనా అత్యుత్తమ ఫలితాలు రాబట్టడంతో విజన్ విద్యాసంస్థ ముందంజలో వుంటుందని విజన్ ఉపాధ్యాయ బృందం, విజన్ విద్యార్థులు పేర్కొన్నారు.

